www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 30 జూన్ 2023
5
చిత్తూరు

సబ్సిడీ పశుగ్రాసం, విత్తనాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సబ్సిడీ పశువు గ్రాసం విత్తనాలకు దరఖాస్తులు చేసుకోవాలని బంగారుపాళ్యం పశు వైద్యసహాయ సంచాలకులు విజయమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పశువైద్యకేంద్రాల్లో సచివాలయాలు, ఆర్‌బికెల్లో పశుగ్రాసం, విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అలాగే మొక్కజొన్నలు ఐదు కేజీల బ్యాగ్ రూ.85లు, జొన్నలు ఐదు కేజీల బ్యాగు రూ.90లతో అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు ఆధార్ ఫోన్ నెంబర్లతో ఆర్‌బికెల్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చరిత్ర పుటల్లోకి 'విజయ'

4న సిఎంచే అమూల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

రాయలసీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారని నాటి వైభవాన్ని చూడలేదు గానీ.. 1978లో చిత్తూరు జిల్లా కేంద్రంలోని విజయ సహకార డెయిరీ పాలవెల్లువ మాత్రం అప్పటి యువకులు, ఇప్పటి వృద్ధులకు గుర్తుంటుంది. దాదాపు ఆరువేల లీటర్ల పాల సామర్థ్యంతో ప్రారంభమై రెండు లక్షల లీటర్ల పాల సేకరణతో దేశంలోనే అతిపెద్ద పాల డెయిరీగా విరాజిల్లిన విజయ సహకార డెయిరీ పేరు మసకభారనుంది. దేశంలో కరువు తాండవిస్తున్న తరుణంలో సహకారరంగంలో అతిపెద్ద పాలడెయిరీగా ఉన్న విజయ డెయిరీ జిల్లాలోని పాడిరైతులకు కల్పతరువుగా నిలిచి ఆదుకుంది.

అనంతరం అంచెలంచెలుగా ఎదుగిన విజయ డెయిరీ 2002 ఆగస్టు 31వ తేదీన హఠాత్తుగా మూతపడింది. డెయిరీ మూతపడటంతో దాదాపు 300 మందికి పైగా వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారు. సహకార రంగంలో నడుస్తున్న పాలడెయిరీలో జిల్లాలోని పాడి రైతులు భాగస్వాములుగా ఉండేవారు. 33ఎకరాల్లో ఏర్పాటు చేసిన పాలడెయిరీ ఆస్తులతో పాటు జిల్లాలో 9,140 పాలసేకరణ కేంద్రాలు, పీలేరు, మదనపల్లి, శ్రీకాహస్తి, పిచ్చాటూరు ప్రాంతాల్లో పాలశీతల కేంద్రాలు కూడా ఉండేవి.

జిల్లాలో అతిపెద్ద సహకార డెయిరీ మూతపడ్డంతో ప్రయివేటు పాల డెయిరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. విజయ డెయిరీని మూసివేయడాన్ని పాడిరైతులు, డెయిరీ కార్మికులు నిరశిస్తూ కొంతకాలం పాటు ప్రత్యక్ష ఆందోళనలు జరిగాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా డెయిరీ మళ్లీ తెరిపిస్తామనే ఆశతో పాడి రైతులు ఎదురు చూశారు. విజయ డెయిరీని మూసివేయడాన్ని ప్రత్యక్షంగా చూసిన పెరుమూరుకు చెందిన రైతు వెంకటాచలం నాయుడు 2004 నవంబర్ ఒకటో తేదీన డెయిరీ ఎదుట మళ్లీ డెయిరీ తెరిపించేంత వరకు చెప్పులు, చొక్క వేసుకోనంటూ దీక్ష పూని సుదీర్ఘ పోరాటాని నేటికీ కొనసాగిస్తున్నారు. ఇదే తరహాలో విఆర్‌ఎస్ పొందకుండా ఎప్పటికైనా డెయిరీ తెరవకపోతారా అంటూ ఎదురు చూస్తున్న కార్మికులకు జగన్ సర్కార్ అమూల్‌కు అప్పగిస్తూ నిర్ణయించడంతో నిరాశే మిగిలింది. విజయ పాలడెయిరీలో నేటికీ భాగస్వాములుగా ఉన్న పాడి రైతులు, కార్మికులతో ఎలాంటి సంప్రదింపులు జరకుండా కోట్లాడి రూపాయల విలువ చేసే విజయ సహకార డెయిరీ ఆస్తులను 99సంవత్సరాలు అమూల్ సంస్థకు అప్పగించడంపై పాడిరైతులు, కార్మికులు ప్రభుత్వ తీరపై దుమ్మెతిపోస్తున్నారు.

సహకార విజయ డెయిరీ (ఫైల్‌ఫొటో)

డెయిరీ వ్యవస్థాపకుడి విగ్రహం తొలగింపు

సహకార విజయ డెయిరీ ఏర్పాటులో కీలపాత్ర పోషించి నాటి పాలకులను ఒప్పించి చిత్తూరు విజయ డెయిరీని జిల్లాకు తీసుకురావడానికి పాపుదేశి వెంకట కృష్ణమనాయుడు (చిత్తూరు సహకార సంస్థల ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి) కుమారుడు వీర రాఘవులు నాయుడు మరణించాక జిల్లాలోని పాడి రైతులు డెయిరీకి పోసే పాలలో లీటరుకు పది పైసలు చొప్పున వీరరాఘవులు నాయుడు విగ్రహ ఏర్పాటుకు విరాళం అందించారు. 1999లో విజయ డెయిరీ ప్రధాన ద్వారం ముందు వీరరాఘవులు నాయుడు నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేశారు. అయితే విజయ డెయిరీ ఆస్తులను అమూల్ అప్పగించనున్న నేపథ్యంలో సిఎం పర్యటన వారం రోజులుండగా బుధవారం హఠాతుగా విగ్రహాన్ని తొలగించడం పట్ల వీరరాఘవులు నాయుడు కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహకార డెయిరీ ఏర్పాటులో కీలపాత్ర పోషించిన వ్యక్తి విగ్రహం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తొలగించడానికి కారణాలు తెలుపుతూ రెండు రోజుల్లో విగ్రహాని తిరిగీ ఏర్పాటు చేయకుంటే జిల్లాకు విచ్చేయనున్న సిఎం దృష్టికి జిల్లాలోని పాడిరైతులతో కలిసి తీసుకుపోతమంటున్నారు.

ఇచ్చిన హామీ మరచిన జగన్

పాదయాత్ర సందర్భంగా చిత్తూరుకు వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి జిల్లాలోని రేణిగుంట, చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలతో పాటు విజయ సహకార డెయిరీని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పునఃప్రారంభిస్తామని మాట ఇచ్చి నేడు అమూల్‌కు అప్పగించడం జిల్లాలోని పాడి రైతుల్ని మోసం చేయడమే అవుతుందని విజయ డెయిరీ కోసం చెప్పులు, చొక్క వదలి సుదీర్ఘ పోరాట చేస్తున్న వెంకటాచలం నాయుడు తెలిపారు. 16 సంవత్సరాలు పాటు తాను డెయిరీ పునఃప్రారంభం కోసం పోరాటం చేశానని చిత్తూరులో ఏసమావేశం జరిగినా డెయిరీ సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయానని, ఎప్పటికైనా తెరుస్తారనే ఆశతో ఎదురు చూశానని తెలిపారు. కానీ విజయ డెయిరీ విషయంలో గత పాలకులకు జగన్‌ను పెద్ద తేడా లేదని, వాళ్ళు తెరిపించకపోయినా ఆస్తులు కారు చౌవకగా అప్పగించలేదని విమర్శించారు. జగన్ విజయ డెయిరీ ఆస్తులను కారుచౌవకగా 99 సంవత్సరాలకు అమూల్‌కు అప్పగించడం జిల్లాలోని పాడి రైతులను ధగా చేయడమే అన్నారు.

రాఘవులు నాయుడు విగ్రహం తొలగించడంతో బోసిపోయి కనిపిస్తున్న దిమ్మె

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

విగ్రహ వివాదం

సహకార విజయ డెయిరీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వీర రాఘవులునాయుడు విగ్రహాన్ని తొలగించడం చిత్తూరులో చర్చనీయాసంగా మారింది. వీరరాఘవులు నాయుడు కుటుంబ సభ్యులు రెండు రోజుల్లో తిరిగీ విగ్రహాన్ని పునఃప్రారంభించకుంటే సిఎం దృష్టికి తీసుకుపోతామంటుంటే రైతు సంఘాల నేతలు విగ్రహం తొలగింపుపై సిఎం పర్యటను అడ్డుకుంటామని హెచ్చరించారు. తెలుగుదేశం నేతలు జిల్లా కలెక్టర్‌ను కలసి విగ్రహం తొలగింపుపై వివరణ కోరారు. రాయలసీమ ప్రాంతంలో పాల డెయిరీ అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతవ్యక్తి విగ్రహం పునఃప్రారంభించాలని వినతిపత్రం అందజేశారు. విగ్రహం తొలగింపుపై తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ మున్సిపల్ అధికార్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ తొత్తులుగా మారిన అధికారులు ఇష్టారాజ్యం వ్యవహరించడం సరికాదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమూల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే విగ్రహాన్ని తొలగించాల్సి వచ్చిందని తొలగించిన విగ్రహాన్ని భద్రపరిచినట్లు నగర కమిషనర్ వివరణ ఇచ్చారు.

విగ్రహాన్ని పునఃప్రతిష్టిస్తాం: కమిషనర్

రాయలసీమ డైయిరీ డెవలప్మెంట్‌ను స్థాపించి రైతులకు ఉపాధి కల్పించడమే కాకుండా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కషిచేసిన వీరరాఘవులు నాయుడుని మేము ఎంతగానో గౌరవిస్తామని, అమూల్ సంస్థ మాస్టర్ ప్లాన్ ప్రకారం వీరరాఘవులు నాయుడు విగ్రహాన్ని సముచిత స్థానంలో తిరిగి పునఃప్రతిష్ట చేస్తామని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. గురువారం నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. విజయ డైయిరీని రాష్ట్ర ప్రభుత్వం అమూల్ డెయిరీకి 99 సంవత్సరాలు లీజుకు ఇవ్వడం జరిగిందని ఈ నేపథ్యంలో అమూల్ వారి మాస్టర్ ప్లాన్‌ప్రకారం మరమ్మతు పనులు జరుగుతున్నాయి. భారీ యంత్రాలు, వాహనాలు లోపలికి వెళ్లాల్సి ఉంటుంది. మరమ్మతు పనులకు అడ్డుగా ఉన్నందున, వీరరాఘవులు నాయుడు విగ్రహాన్ని చాలా జాగ్రత్తగా తీసి సురక్షిత ప్రాంతంలో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ పనులు జరుగుతున్న సమయంలోనే కొందరు ఫోటోలు తీసి వ్యతిరేకంగా ప్రచారం చేశారని, విగ్రహానికి ఎలాంటి హాని కలగకుండా చాలా జాగ్రత్తగా తీసి తగిన రక్షణచర్యలు తీసుకొని భద్రపరిచినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు విగ్రహం ఫోటోలు పత్రికల వారికి చూపించారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా విగ్రహాన్ని సమచిత స్థానంలో తిరిగి ఏర్పాటు చేస్తామన్నారు.

విగ్రహం భద్రపర్చిన్నట్లు ఫోటో చూపుతున్న నగర కమిషనర్

10, 11 తేదీలలో కలెక్టరేట్ ఎదుట

36 గంటలు ఆందోళన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఐసిడిఎస్ పరిరక్షణ కోసం, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని 10,11 తేదీలలో 36 గంటల పాటు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమం పోస్టర్‌ను గురువారం సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కేపీ.లలిత, షకీలా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ జూలై 10న కోరికల దినం సందర్భంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉదతం చేయాలని ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేయడం జరుగుతున్నదని తెలిపారు. గత 48 సంవత్సరాల నుండి గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీసం ఉద్యోగభద్రత కల్పించడం లేదని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, జిల్లాలో ఉన్న ప్రాజెక్టులలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం జరిగే 36 గంటల ధర్నాను జిల్లాలో ఉన్న మెయిన్ వర్కర్ మినీ వర్కర్ హెల్పర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు ప్రమీల, శ్యామల, జమున, అనిత భారతి, లత పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న అంగన్వాడీ యూనియన్ నేతలు

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు
గడప గడపకు మన ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం:

పేదల అభివద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైస్‌శాఖ మంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం ఎంఎం విలాసం పంచాయతీ పరిధిలోని కొత్తఇండ్లు, మాకమాంబాపురం, కుమ్మర గుంట, ఒడ్డిండ్లు, ఎం.క్రిష్ణాపురం, ఎన్ఆర్ కంద్రిగ గ్రామాల్లో సర్పంచ్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆర్థికాభివద్దే లక్ష్యంగా సంక్షేమాలు అందిస్తోందని గుర్తుచేశారు. పేదల పాలిట కల్పవక్షంగా నిలుస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి రానున్న -ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు మాకమాంభా విలాసపురం గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ ఒకే ఇంటిలో రెండు కాపురాలు ఉంటున్నారని, ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి నూతనంగా వివాహాలైన వారిని గుర్తించి పక్కాగహాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎం కష్ణాపురం గ్రామంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలను మర్మత్తు, వడ్డిండ్లకు చెందిన మహిళలు వర్షం వస్తే గుంట నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోందని, కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరడంతో స్పందించిన మంత్రి వెంటనే ప్రణాళిక సిద్ధం చేసి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దేశమ్మ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, ఎంపీడీఓ మోహన మురళీ, తహసీల్దార్ రవికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న డిప్యూటీ సిఎం నారాయణ స్వామి

కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

సిఐటియు జిల్లా కమిటీ పిలుపు

సిఐటియు జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి సురేంద్రన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, వ్యతిరేక విధానాలపై జులై నెలలో జిల్లావ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని గురువారం జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు, రైతులకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని దీన్ని ఉద్యోగులు కార్మికులు అర్థం చేసుకొని సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలను ఉదతం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు ఎన్నికలకు మునుపు అనేక వాగ్దానాలు చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతున్నారని, ఉద్యమాలు చేసే అయినా పాలకులకు గుర్తుచేయాలన్నారు. ఈరాష్ట్రంలో అంగన్వాడీలు కనీస వేతనాల కోసం అనేక పోరాటాలు చేశారన్నారని, తెలంగాణ కన్నా ఎక్కువ జీతం ఇస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మాట మర్చిపోయారని ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ వర్కర్లు మున్సిపల్ వర్కర్లు అనేకకష్టాలు పడుతూ పని చేస్తుంటే వారి సమస్యలను వినకపోవడం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం, మా ప్రభుత్వం గొప్పది అని మీకు మీరే గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉద్యోగస్తుల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికులు మరింత గట్టి పోరాటాలు నిర్వహిస్తారని తెలిపారు. చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో సీఐటీయూ అనేక ఉద్యమాలు చేపడుతుండదని ఆ ఉద్యమాలకు అన్నిరకాల కార్మికులు మద్దతు పలుకుతున్నారని, కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కరించేంత వరకు ఐక్యఉద్యమాలు సిఐటియు చేపడుతుందని తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ఇద్దరు దొందుదొందే అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ, కులాల మధ్య కుంపట్లు పెడుతూ, ఆర్ఎస్ఎస్ డైరెక్షన్‌లో ఆదాని, అంబానీ ఆధ్వర్యంలో ప్రజావ్యతిరేక నిర్ణయాలు చేయడం, దాన్ని ప్రజలు తిప్పుకొట్టడం మనం చూస్తున్నాం, ప్రజలపై భారాల మీద భారాలు వేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి అలవాటుగా మారిందన్నారు. ఈ ప్రభుత్వాలకి చరమగీతం పాడే రోజు దగ్గరపడ్డాయన్నారు. వీవోఏ సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.షకీలా, లలిత, ప్రమీలమ్మ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు గిరిధర్ గుప్తా పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జేపిసి చైర్మెన్ చైతన్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2022 డిసెంబర్ 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఓంప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా జెఏసి నాయకుల సమావేశం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వైద్య, విద్య, పశు సంవర్ధక శాఖ, ఆర్‌టిసి మునిసిపల్, గ్రామపంచాయతీ, ద్రవిడ యూనివర్సిటీ, సర్వశిక్ష తదితర శాఖల్లో వేలాదిమంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో టీచర్స్, గెస్ట్ టీచర్స్ సర్వీసులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జిల్లా జెఏసి చైర్మన్ పి.చైతన్య, ప్రధాన కార్యదర్శి శివకుమార్, గౌతమ్, గంటా రాజా డిమాండ్ చేశారు. ద్రవిడ యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగుల 55 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు విజ్ఞప్తి చేశారు. సర్వశిక్ష కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌ను ఉద్యోగంలో కొనసాగించాలని, నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ ప్రకారం తీసుకోవాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం సరికాదని ఇదివరకే పనిచేస్తున్న వారిని కొనసాగించాలని కోరారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బకాయి జీతాలు చెల్లించే విధంగా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీచేయాలని విజ్ఞప్తి చేసారు. లేకుంటే దశల వారీగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేపిసి నేతలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: మండలంలోని ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. తూగుండ్రం పంచాయతీ ఆవలకొండలోని పలువురు ముస్లింలకు చెందిన చిన్నారులు, యువకులు, పెద్దలు అజా ఖానాయే జహారాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద మత గురువులు నబీల్ మౌలానా, అబీద్ అలీ మౌలానా కలిసి బక్రీద్ పండుగ గురించి వివరించారు. అంజుమన్ అబ్బాసియా కమిటీ అధ్యక్షులు నియాజ్‌అలీ, కార్యదర్శి షాకిర్‌అలీ, అబ్బాసియా చార్టిబుల్ కమిటీ అధ్యక్షులు గులాంహుస్సేన్, యగ్బాల్, రహమత్, అంజత్ అలీ హుస్సేన్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండలంలోని ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ముస్లిం కాలనీలోని మసీద్ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. పలువురు మసీద్ అవరణంలో పేదలకు దానధర్మాలు చేపట్టారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో బక్రీద్ పండుగ శుభ సందర్భంగా మండల మైనార్టీ సెక్రటరీ ఖలీంబాష తీర్థం ముస్లిం సోదరులకు బక్రీద్ ఈద్ ముబారక్ సందర్భంగా విందు భోజనం ఏర్పాటు చేశారు. చాంద్ బాషా పటేల్, రహంతుల్లా, ముత్తువల్లి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. మండలంలోని మొగిలి వెంకటగిరి ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం మత గురువులు బక్రీద్ విశేషాలను తెలియజేశారు.

నగరి: పట్టణంలో గురువారం బక్రీద్ వేడుకలు జరిగాయి. స్థానిక జామియా, మక్కా మసీదులో అధికసంఖ్యలో ముస్లీం సోదరులు హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. మండలంలోని మీరాసాహెబ్ పాళెం, వేలావడి తదితర గ్రామాల్లో బక్రీద్ సందడి కనిపించింది.

సిఎం పర్యటన విజయవంతం చేద్దాం

మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి పిలుపు

సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికార్లతో సమీక్షిస్తున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జూలై 4న రాష్ట్రముఖ్యమంత్రి చిత్తూరు పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో సిఎం చిత్తూరు జిల్లా పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు తలశీల రఘురాం, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, ఎంఎల్‌సి భరత్, చిత్తూరు, పూతలపట్టు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్.బాబులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సిఎం మాట్లాడుతూ సిఎం పర్యటనను ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కలెక్టర్ సంబంధితశాఖ అధికారులకు, సిబ్బందికి విధులను కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగానికి మంచిపేరు వచ్చేలా తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి ఈ పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చిత్తూరు పర్యటన సందర్భంగా చీలాపల్లి సమీపమంలో ఉన్న (క్రిస్టియన్ మెడికల్ కళాశాల) సీఎంసి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసే హెలిప్యాడ్, మెడికల్ కళాశాలకు భూమిపూజకు సంబంధించి ఏర్పాట్ల పనులను ఎమ్మెల్సీ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశీల రఘురామ్, ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పరిశీలించారు. జులై 4వ తేదీన సిఎం చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మధ్యాహ్నం గుడిపాల మండలం, చీలాపల్లి వద్ద ఉన్న సిఎంసి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల ఆసుపత్రికి భూమిపూజ, పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభ, పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటకు సంబంధించి సిఎంసి ఆసుపత్రి వద్ద, పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసి హెలిప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లు పనులను విద్యుత్, ఆర్‌అండ్‌బి, తహశీల్దార్లుకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్‌తో పాటు అదనపు ఎస్పీ సుధాకర్, చిత్తూరు ఆర్డీఓ రేణుక, ఇన్చార్జ్ డిఎం అండ్ హెచ్‌ఓ రాజశేఖర్‌రెడ్డి, గుడిపాల తహశీల్దార్ బాబురాజేంద్ర ప్రసాద్, విద్యుత్, ఆర్‌అండ్‌బి అధికారులు, సిఎంసి ఆసుపత్రి డాక్టర్ల, అధికారులు పాల్గొన్నారు.

పాలసముద్రం ఎస్ఐగా ప్రసాద్

ఎస్ఐను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -పాలసముద్రం: పాలసముద్రం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బి.ప్రసాద్ గురువారం బాధ్యత చేపట్టారు. ఆయన చిత్తూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. బదిలీపై పాలసముద్రం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా వచ్చామని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి తీసుకొస్తున్న ఫిర్యాదులను వెంటనే స్పందించి పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు అన్ బాలగన్, మండల కన్వీనర్ తులసీరామ్ యాదవ్, పుత్తూరు కేశవరెడ్డి పార్టీ కార్యకర్తలు కలిసి ఆయనకు ఘన సన్మానం చేశారు. ఆర్‌బికె ఛైర్మన్ పోలయ్య, మహేష్ బాబు పాల్గొన్నారు.

మామిడికి మద్ధతు ధర ప్రకటించాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని జులై 3వ తేదీ సోమవారం బంగారుపాళ్యం మార్కెట్ యార్డు ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు మామిడి రైతు శాంతమూర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ధర్నాలో పూతలపట్టు నియోజకవర్గం రైతులు పాల్గొని విజయంవతం చేయాలని పిలుపునిచ్చారు.

గడ్డి వాము దగ్ధం

ప్రజాశక్తి- వెదురు కుప్పం: మండలంలోని ఆళ్లమడుగు దళితవాడకు చెందిన చెంగయ్యకు సంబంధించిన గడ్డివామి ప్రమాదవశాత్తు గురువారం దగ్ధమైంది. తమ పశువుల మేత కోసం దాచిన గడ్డివామి పూర్తిగా కాలిపోవడంతో మంటలు ఆర్పేందుకు గ్రామస్తులు ఎంత ప్రయత్నించినా వీలుకాకపోవడతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.25000లు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో
అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- పలమనేరు: శాంతిపురం మండలం పరిధిలో ఉన్న కడపల్లి వద్ద ప్రభుత్వం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8,9 తరగతిలకు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలయుధం ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలో గల జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో మణి అధ్యక్షతన ఈ విషయంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రామకుప్పం, పూతలపట్టు, శాంతిపురం మండలాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను పేదపిల్లల అభ్యున్నతి కోసం మౌలిక వసతులతో కూడిన ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నుండి ఆ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన కారణంగా ప్రస్తుతం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చేరడానికి అనేకమంది విద్యార్థులు చొరవ చూపిస్తున్నారన్నారు. గురుకుల పాఠశాల రోడ్డు లోపల, బయట, కంకర తేలి గుంతలమయంగా ఉందని దీనివలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తుచేశారు. అదనపు సెక్షన్ల విషయంలో డిసిఓ, కలెక్టర్, చొరవ తీసుకొని వెంటనే సెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్థసారథి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, రామస్వామి, పాండురంగాచారి, ఈశ్వర్, మునిరత్నం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై జాగ్రత్తగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమంపై జాగ్రత్తగా వ్యవహరించాలని కమిషనర్ హరిత సచివాలయ సిబ్బందికి సూచించారు. 30, 31 సచివాలయాలను, బొమ్మగుంట పరిసరాలను కార్పొరేటర్ సికె రేవతితోకలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజా పథకాలు అర్హులైన వారికి ఖచ్చితంగా అందాలని, ఒకవేళ ఎవరికైనా అర్హత వుండి అందకుండా వుంటె ఇంటింటికి వెళ్లి వారికి వచ్చేలా చూడాలన్నారు. వాలంటీర్లు తమ ప్రాంత పరిధిలోని ప్రతి 50 ఇళ్లను క్షుణ్ణంగా సర్వే చేయాలన్నారు. లైట్ వెలగడం లేదని చెప్పడంతో ఎలక్ట్రికల్ డిఇ నరేంద్రకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సి.కె.రేవతి, వార్డ్ నాయకులు సి.కె.రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: జగనన్న సురక్ష గడపగడప సర్వే కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, కుటుంబాలకు అవసరమైన ధృవపత్రాలు అందించేలా చూడాలని తిరుపతి ఆర్ డి ఓ కనక నర్సారెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక తిరుపతి నగరపాలక సంస్థ 41 వ వార్డు 1, 2 సచివాలయాల పరిధిలో ఆర్డిఓ విస్తతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వే లో వున్న సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్లకు పలు సూచనలు చేశారు. ఆర్డీఓ మాట్లాడుతూ సురక్ష సర్వే జరిగిన 7 వ రోజు కుటుంబాలకు అవసరమైన దవపత్రాలను క్యాంపు నిర్వహించి అందించాల్సి ఉంటుందని సూచించారు. ఆర్డీవో పర్యటన లో వార్డు స చివాలయ అడ్మిన్ లు సుభాస్, లావణ్య వాలంటీర్లు తేజేస్ , ఝాన్సి, శైలజ, శివ, వసంత వున్నారు.

.జగనన్న పథకాలతో సంక్షేమం

ప్రజాశక్తి-క్యాంపస్: వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్వీయూ పరిపాల భవన్ ఎదుట 24 కేజీల కేక్ ని కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జగనన్న చేసిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలందరూ సంతోషాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు ముని, నరేష్ పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక .. బక్రీద్

చిన్నగొట్టిగల్లు

గూడూరు


తిరుపతి(మంగళం)

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎస్.సాజహాన్, గౌసియా మస్జిద్ ముత్తువల్లి, ఆరీఫ్ ఖాన్, సత్తార్ ఖాన్, కదీర్, షబ్బీర్‌లు మాట్లాడుతూ ఒకానొక సందర్భంలో మహా ప్రవక్త అల్లాహ్ ప్రభువు అవధూత ఇబ్రహీంను పరీక్షించదలిచాడు. ప్రభువాజ్ఞను శిరసా వహించిన ఇబ్రహీం తన కన్న కొడుకు ఇస్మాయిల్ని బలిపీఠమెక్కించాడు. తండ్రి ఆదేశాన్ని వినయంగా ఒప్పుకొని సత్వరమే బలిదానానికి సిద్ధపడ్డాడు. విస్తుపోయిన అల్లాహ్ బలిపీఠంపై బకరాను పెట్టి ఇస్మాయిల్ని రక్షించాడు. ఇబ్రహీం త్యాగధనుడు ఇస్మాయిల్ త్యాగశీలి. వినయ విధేయతలకు సూచికగా బక్రీద్ పండును జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. చిన్న గొట్టిగల్లులో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు గురువారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు, ముస్లిం మైనారిటీలు అజీజ్ ఖాన్, జిలానీ బాషా, బాబా భాయ్, అల్తాఫ్, సందని, అహమద్ బాషా, షబ్బీర్, మదర్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: త్యాగం, ప్రేమ, కరుణ, మతసామరస్యానికి నిదర్శనం బక్రీద్ పండుగ. గురువారం పుత్తూరు పట్టణంలోని మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు మహమ్మద్ నబీ, రఫీ అహ్మద్, గౌస్‌బాష, ఖాజాపీర్, మహమ్మద్‌లి రఫీ, హామీద్ బాషా, శబ్బర్, శంషు, రసూల్, షకీల్‌లి, జబీర్, నజీర్, యూనాస్, కరీమా తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంట పట్టణంలో గురువారం ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. మసీదు నుంచి ఈద్గా వరకు నడుచుకొని వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రేణిగుంట మసీదు మతపెద్దలు, ముస్లిం సోదరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): మంగళంలోని బీటీఆర్ కాలనీ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో గురువారం బక్రీద్ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చాన్‌బాషా(మెడికల్), సెంట్రింగ్ చాన్‌బాషా, ముతువలీ, మహబూబ్ పీరా, అజీ, ఇమామ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం ఎస్‌బీఆర్‌పురంలో గురువారం నడివీధి గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అంబళ్లు, సాయంత్రం పొంగళు పెట్టి నైవేద్యం సమర్పించారు. సర్పంచ్ మణి రాజు దంపతులు, బాబురాజు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, ఆలయ కమిటీ ఛైర్మన్ గెడ్డం సుబ్రహ్మణ్యం యాదవ్, పెద్దగొల్ల సుబ్రహ్మణ్యం యాదవ్, పెద్దబ్బ రాజు, శ్యామయ్య, భాస్కర్ రాజు, మాధవ రాజు, కష్ణమరాజు, చంద్రశేఖర్ రాజు, ప్రసాద్ రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని గతవారం రోజులుగా పోలవరం పోరుకేక మహా పాదయాత్ర జరుగుతోంది. బాధితుల క్షేమం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల కోసం గతవారం రోజులుగా విరాళాలు సేకరించామన్నారు. కార్యక్రమంలో సి.ఐ. టి.యు నాయకులు బి.వి.రమణయ్య, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, యస్.సురేష్, బి.చంద్రయ్య, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట తహశీల్దారుగా ఉదయ్ సంతోష్

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట తహశీల్దారుగా ఉదయ్ సంతోష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. తహశీల్దారును డిప్యూటీ తహశీల్దారు ప్రేమ్ కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వో రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్‌పై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి-వెంకటగిరి: కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం దళితులపై చిత్తశుద్ధి ఉంటే భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ పై కాల్పులు జరిపిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వెంకటగిరి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల ఐక్య వేదిక కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య, మాల ఐక్యవేదిక నాయకులు నర్సింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుమూల పాపారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్ కే రఫీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలతో సంక్షేమం



ప్రజాశక్తి-క్యాంపస్: వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్వీయూ పరిపాల భవన్ ఎదుట 24 కేజీల కేక్ ని కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జగనన్న చేసిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలందరూ సంతోషాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు ముని, నరేష్, హేమచంద్, యుగంధర్, సాయి, పవన్, కలందర్, అక్షయ్, వినోద్, సుధీర్, మనోజ్, నాగరాజు, సిద్ధూ, చందు, గౌతమ్ పాల్గొన్నారు.

లోకేష్.. నోరు అదుపులో పెట్టుకో..!

- ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: 'వయస్సులో చిన్నవాడివి.. మంత్రిగా పనిచేశావు.. రాజకీయంలో అనుభవం లేని వాడివి.. మా ముఖ్యమంత్రిని, అధికారులను, ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను మాట్లాడేటప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం నీకు తగదు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది' అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు నారా లోకేష్ బాబుపై ఫైరయ్యారు. గురువారం ఆయన గూడూరులో విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మంచి సంస్కారంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పెంచాడన్నారు. కనీసం వార్డు మెంబర్‌గా గెలవలేని లోకేష్ ముఖ్యమంత్రి గురించి మాట్లాడటం ఏంటన్నారు. రాష్ట్రాన్ని అభివద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రతిఒక్కటి నెరవేర్చి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని.. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా టిడిపి ఉండేదని.. ప్రజలెవరూ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. మాజీ సీఎం వైఎస్సార్ కొడుకుగా జగన్ ఎలా మాట్లాడుతున్నారో లోకేష్ నేర్చుకోవాలన్నారు. ఏపీ లో సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక విషం కక్కుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బొమ్మిడి శ్రీనివాసులు, మనుబోలు సతీష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోపణలు చేసేముందు వాస్తవాలు తెలుసుకోవాలి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని వైసీపీ సీనియర్ నాయకులు కోడూరు మీరారెడ్డి తన నివాసంలో ఆయన అనుచరులు , వైసీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరుమీరారెడ్డి మాట్లాడుతూ లోకేష్ ముందు మంగళగిరిలో పోటీ చేసి గెలవాలని.. ఆ తర్వాత రాజకీయ నాయకుడు అవుతావన్నారు. 30 సంవత్సరాల నుండి రాజకీయాలు చేస్తున్న మాపై ఆరోపణలు ఏంటని.. నిజం ఏంటో కోటమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రమాణం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానన్నారు. ఇష్టం వచ్చినట్లు ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ ను చదివి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అనంతరం నిరసనకు బయలుదేరుతుండగా డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్‌లు అడ్డుకొని సర్దిచెప్పారు. అనంతరం లోకేష్ దిష్టి బొమ్మని దహనం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గూడూరు రాజేశ్వర రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, శంకర్‌రెడ్డి, సుభన్, రవి రాజు, శేషు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే పగడ్బందీగా చేపట్టాలి

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

ప్రజాశక్తి -గూడూరు: జగనన్న సురక్ష గడపగడప సర్వే కార్యక్రమం పగడ్బందీగా చేపట్టాలని.. కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలు అందించేలా అధికారులు చూడాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో విస్తతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వేలోని సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు పలు సూచనలు, సలహాలు చేయడం జరుగుతుందన్నారు. సురక్ష సర్వే జరిగిన 7వ రోజు కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలను క్యాంపు నిర్వహించి అందించాలన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్స్ ఉచితంగా మంజూరు చేయడం జరుగుతుందని.. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని గూడూరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టీడీపీ అధికారంతోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-క్యాంపస్: 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో భాగంగా 36వ రోజు పులివర్తి నాని గారు గురువారం తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీ కాలనీ, గరుడ ఎన్ క్లేవ్, ఎన్టీఆర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో టీటీడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేద పాఠశాల నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న "తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర వేద పాఠశాల మొదటి స్నాతకోత్సవం వేడుక అంగరంగ వైభవంగా సాగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించగా.. వేద పండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 8 సంవత్సరాల పాటు వేద విద్య శుక్ల, యజుర్వేదంను అభ్యసించిన విద్యార్థులకు యోగ్యతా పత్రంను అందజేశారు. అలాగే 10 గ్రాములు వెండి పతకం బహూకరించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా చెవిరెడ్డి సొంత నిధులతో రూ.3 లక్షల నగదును అందజేశారు. ఎ.వి.ధర్మారెడ్డి మాట్లాడుతూ వేద విద్య పరిరక్షణ బాధ్యత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు తీసుకోవడం చాలా గొప్ప విషయమని టీటీడీ ఈవో ఎ.వి.ధర్మారెడ్డి పేర్కొన్నారు. టీటీడీ వంటి అతి పెద్ద సంస్థ 7 వేద పాఠశాలలను మాత్రమే నిర్వహిస్తోందన్నారు. వేదం చెప్పే అధ్యాపకుల కొరత బాగానే ఉందన్నారు.. విద్యను అభ్యసించే విద్యార్థులు తక్కువ శాతం ఉన్నారన్నారు. ఈ క్రమంలో వేద పాఠశాల నిర్వహణ చాలా కష్టతరమైనది.. అయినా వేద పాఠశాల నిర్వహణకు సంకల్పించడాన్ని కొనియాడారు. చెవిరెడ్డి వంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారుసంకల్పించడం శుభ పరిణామమన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
I.A.NO. 2979/2022
O.S.NO. 376/2022

Between:
Gutha Yasodamma and 2 others ....Plaintiffs
AND
Nallabothu Sampoornamma and 5 Others ......Defendants

NOTICE TO THE RESPONDENT NO.6 BY WAY OF PAPER PUBLICATION

TO
R.6; G. Anil, S/O Late Venkatamuni Naidu,
Residing at Oddipalli Village,
Arimakulapalle Post,
S.R.Puram Mandal, Chittoor Dist., A.P.

Please take notice that the above suit filed against the defendants, for permanent injunction over the plaint schedule property, by the plaintiff and also filed a petition in I.A.NO.2979/2022 for temporary injunction same is posted to 04-08.2023,for your appearance.if you have got any objections you may appear before the above said court at 10.30A.M. on 04-08-2023, either in person (or)through an advocate and file your objections,if you fail to appear on that day,the matter will be decided exparte.

Sri. Gali Ramesh, B.com., B.L.,
Advocate, Puttur

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
O.S.NO. 376 / 2022

Between
Gutha Yasodamma and 2 others ....Plaintiffs
AND
Nallabothu Sampoornamma and 5 Others ....Defendants

SUIT SUMMON TO THE DEFENDANT NO.6 BY WAY OF PAPER PUBLICATION

TO
D6; G. Anil,
S/O Late Venkatamuni Naidu,
Residing at Oddipalli Village,
Arimakulapalle Post,
S.R.Puram Mandal, Chittoor Dist., A.P.

Please take summon that the above suit filed against the defendants, for permanent injunction over the plaint schedule property, by the plaintiff same is posted to 04-08.2023, for your appearance. if you have got any objections you may appear before the above said court at 10.30A.M. on 04-08-2023, either in person (or)through an advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

Sri.Gali Ramesh, B.com., B.L.,
Advocate, Puttur

ఘనంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు తుంటి సుధాయాధవ్ ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి క్రేన్‌తో భారి గజమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాటల సీడీని ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) : భవిష్యత్తు యువ నాయకుడిగా చంద్రగిరి నియోజికవర్గంలో ప్రజల ఆధరాభిమానాలను చూరగొనుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై రణధీరపురం వైసిపి ఇన్‌ఛార్జి, సప్తగిరి కాలనీ పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మోహిత్‌రెడ్డిపై పాటలను తయారు చేయించారు. మోహిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తుమ్మలగుంటలో వైసిపి వార్డు మెంబర్లు, నాయకులతో కలిసి పాటల సీడిని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెరేంద్రరెడ్డి, మహ్మద్ ఖాసిం భాషా, నాగరాజు, మురగేష్, మురళి, భాస్కర్‌యాదవ్, సురేంద్ర, సతీష్, సోము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రోటరీ క్లబ్‌కు సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): గత 64 సంవత్సరాలుగా సేవా చరిత్రను కలిగిన తిరుపతి రోటరీ క్లబ్‌కు 2022-23 గాను ఇటీవల బెంగళూరు కేంద్రంగా నిర్వహించిన అవార్డుల సభలో సేవా పురస్కారాలను ప్రదానం చేశారని తిరుపతి రోటరీ క్లబ్ అధ్యక్షులు కోర వెంకట చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రోటరీ క్లబ్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు ఇలా పలు విభాగాల్లో తిరుపతి రోటరీ క్లబ్ సేవలను పురస్కారాలు అందాయన్నారు. ఇన్నేళ్లుగా సహకరిస్తూ వస్తున్న క్లబ్ కోశాధికారి రాజేష్‌కుమార్, డైరెక్టర్లు కరుణానిధి, శ్రీదత్, రెడ్డెప్ప రెడ్డి, బాలాజీ చౌదరి, రవికుమార్, హేమచంద్ర, పురుషోత్తం రెడ్డి, దామోదరం, జయరాం ప్రసాద్, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దేశ అభివృద్ధి సూచికలో గణాంకాలే ప్రామాణికం

ప్రజాశక్తి-క్యాంపస్: ఏ దేశ అభివృద్ధి సూచికలు అయినా గణాంకాలే ప్రామాణికం వహిస్తాయని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. భారతి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ స్టాటిస్టిక్స్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సాంఖ్యక శాస్త్రం పూర్వ విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ 131వ జయంతి సందర్భంగా 17వ జాతీయ గణాంక దినోత్సవం సావేరి అతిథి గహంలోని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో సాంఖ్యక శాస్త్ర విభాగం ప్రాముఖ్యత సాంఖ్యక శాస్త్ర, గణాంక శాస్త్రం ఆవశ్యకతను గురించి వివరించారు. యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్‌లో నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీని 2023-24 సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఐఎస్‌పీఎస్ కన్సల్టెన్సీ సర్వీస్ సెల్‌ను ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.రామమూర్తి ప్రారంభించారు. ముఖ్య వక్త ఆచార్య మార్టిన్ లూథర్ విలియమ్స్ మాట్లాడుతూ గణాంకాల వినియోగాన్ని వివరించారు. కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ప్రముఖ గణాంక శాస్త్రవేత్తలు చేసిన కృషిని ప్రారంభోత్సవ కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడారు. ఐఎస్‌పీఎస్ అధ్యక్షుడు ఆచార్య ఆర్.రాజశేఖర్‌రెడ్డి, ఈసీ మెంబర్ డాక్టర్ పి.లావణ్యకుమారి, కార్యక్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ఇంచార్జి డాక్టర్ ఎం.శివపార్వతి పాల్గొన్నారు.